V3 NEWS విశ్వంభర 30-10-2024 బుధవారం www.vishvambhara.com
జనరల్ న్యూస్ 05

అక్షరదీక్ష

## సర్ ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

ఎల్బీ నగర్, జులై 30 అక్షరదీక్ష



ఆగస్టు 3 న సర్ కార్యక్రమం ముగియనున్న సందర్భంగా రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్,సాయి నగర్ కమ్యూనిటీ హాల్‌లలో కొనసాగుతున్న సార్ నమోదు ప్రక్రియను మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటర్ల నమోదు,పత్రాల పరిశీలన, సిబ్బంది పనితీరు,ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు.ఇంకా పేరు నమోదు చేసుకోని అర్హులైన ప్రతి ఓటరు వెంటనే అవసరమైన పత్రాలతో సార్ కేంద్రాలను సందర్శించి తమ పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీవాసులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్షరదీక్ష

## శిథిలావస్థలో ఉన్న భవనాలను పరిశీలించిన జడ్‌సీ

మహేశ్వరం, జులై 30 అక్షరదీక్ష



నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో శిథిలావస్థలో ఉన్న గవర్నమెంట్ స్కూల్, కమ్యూనిటీ హాల్,మినీ ఫంక్షనల్ షెడ్,నవజ్యోతి మహిళా భవన్,ఓపెన్ జిమ్ ల భవనాలను,ఎల్బీనగర్ జోనల్ కమిషనర్,డీసీ శ్రీకాంత్ తో కలిసి సుడిగాలి పర్యటన చేసి పరిశీలించారు. నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నారు. కార్యక్రమంలో ఏఈ విజయ్,ఈఈ కార్తీక్ ఈ డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్,జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలీ, జనార్ధన్ గౌడ్,ఆసిఫ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

అక్షరదీక్ష

## మద్ది కర్ణాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కర్మన్‌ఘాట్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

హైదరాబాద్ జులై 30 అక్షరదీక్ష



తుమ్మలూరు మాజీ సర్పంచ్,రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా, కర్మన్‌ఘాట్ శ్రీ ధ్యాన ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రస్తుతం బ్రెయిన్ స్ట్రోక్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కర్ణాకర్ రెడ్డి త్వరగా కోలుకొని తిరిగి ప్రజా జీవితంలో అడుగు పెట్టాలని భక్తులు, స్నేహితులు స్వామివారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డిని హాస్పిటల్ లో చేర్పించి ఎప్పటికప్పుడు చికిత్స అందేలా చూస్తున్న చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి స్నేహితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గోపాల్ ముదిరాజ్, బత్తుల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ కర్ణాకర్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజాసేవకే అంకితమైన నాయకుడు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.ఆయన త్వరగా కోలుకోవాలి..కష్ట సమయంలో ఒక పెద్దన్నలా ఆదుకుని,ప్రత్యేక శ్రద్ధతో ట్రీట్మెంట్ చేయిస్తున్న రంజిత్ రెడ్డికి మేము జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.మాధవ్ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్,బత్తుల శ్రీనివాస్ రెడ్డి,పల్లెల నరసింహారెడ్డి, ఎం. భాష,గోగు శేఖర్ రెడ్డి, రాజేష్ యాదవ్,వెంకట్ చారి,వెంకటేష్,భాస్కర్ రావు,కొండ యాదగిరి, ఉయ్యాల యాదయ్య గౌడ్, రామకృష్ణ,శ్రీనాథ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,తిరుపతిరెడ్డి, సదానందం,సీతారాం రెడ్డి, తదితర స్నేహితులు, భక్తులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో పరిశుభ్రత పనులు చేయించిన పాశం గోపాల్ రెడ్డి

విశ్వంభర,గుర్రంపోడు:



సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఒ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా తన సొంత ఖర్చులతో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.పాఠశాల ప్రాంగణంలో పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత, విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి డి. విజయశ్రీ మాట్లాడుతూ, ఎలాంటి స్వార్థం లేకుండా విద్యార్థినుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తన సొంత ఖర్చులతో పాఠశాల పరిశుభ్రత పనులు చేపట్టిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినులు కూడా పాశం గోపాల్ రెడ్డి చేసిన సేవను అభినందిస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సేవలో ఆయన చూపుతున్న చొరవ ఆదర్శప్రాయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు ప్రశంసించారు.